సూర్య 18వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
సోమవారం 10, మార్చి 2025 పేజీలు - 8

# రేపు, ఎల్లుండి ఎస్సీ, ఎస్టీ కమిషన్ జిల్లాలో పర్యటన

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ జిల్లా బ్యూరో

ఈనెల 11, 12 తేదీలలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ నల్గొండ జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అధ్యక్షతన సభ్యులు కుస్రం నీలాదేవి ,రాంబాబు నాయక్, కొంకతి లక్ష్మీనారాయణ ,జిల్లా శంకర్, రేణిగుంట్ల ప్రవీణ్ లు జిల్లాలోని ఎస్ సి, ఎస్టీలపై దాడుల కేసులు, భూములకు సంబంధించిన కేసులపై సమీక్ష నిర్వహిస్తారని తెలిపారు. 11వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు కమిషన్ సూర్యాపేట నుండి నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం చేరుకొని సాయంత్రం 5.30 వరకు సమీక్ష నిర్వహిస్తారని, అనంతరం నల్గొండ నుండి బయలుదేరి 6.30 కు నాగార్జునసాగర్ చేరుకుంటారని, అక్కడే రాత్రి బస చేసి 12వ తేదీ ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 12 వరకు ఇరిగేషన్, ట్రాన్స్కో ,జెన్కో అధికారులతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఉంటుందని, మధ్యాహ్నం 1 గంటకు కొండమల్లేపల్లి మండలం పిలియా తండా లో వెంకటేశ్వర స్వామి దేవాలయం సందర్శిస్తారని, అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు నల్గొండ నుండి బయలుదేరి హైదరాబాద్ వెళ్తారని ఆమె తెలిపారు.

# తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులు ఖరారు

## ఇప్పటికే ఓ సీటును సీపీఐకి ఇచ్చిన కాంగ్రెస్

## ఒక ఎస్టీ, ఒక ఎస్సీ, ఒక మహిళకు అవకాశం ఇచ్చిన కాంగ్రెస్

## ఊహించని విధంగా తెరపైకి విజయశాంతి పేరు

## ఎమ్మెల్సీ అభ్యర్థులుగా అద్దంకి దయాకర్, శంకర్ నాయక్, విజయశాంతి

నల్గొండ ఉమ్మడి జిల్లా బ్యూరో



తెలంగాణలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులకు ఆ పార్టీ అధిష్టానం పేర్లను ఆదివారం ప్రకటించింది. తెలంగాణలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులను ఆ పార్టీ అధిష్టానం ఖరారు చేసింది. నాలుగు స్థానాల్లో ఒక్క స్థానాన్ని సిపిఐ కి కేటాయించగా మిగిలిన మూడు స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించింది. ఇందులో అద్దంకి దయాకర్, శంకర్ నాయక్, విజయశాంతి పేర్లను తయారు చేసినట్లు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ ప్రకటించారు. ఎమ్మెల్యే కోటా నుంచి 5 ఎమ్మెల్సీల ఎన్నికలకు ఈనెల 10వ తేదీలోగా నామినేషన్లు దాఖలు చేయాల్సి ఉంది. ఎమ్మెల్యేల సంఖ్యా బలం ఆధారంగా మూడు కాంగ్రెస్‌కు, ఒకటి బారాసకు వస్తాయి. ఐదో స్థానం కోసం ఎంఐఎంతో పాటు మరికొన్ని ఓట్లు అవసరం అవుతాయి. బారాసర్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరిన వారు ఓట్లు వేస్తే కాంగ్రెస్‌కు నాలుగో సీటు లభించే అవకాశం ఉన్న సుప్రీంకోర్టులో కేసు నేపథ్యంలో ఈ ఎమ్మెల్యేలు ఎలాంటి వైఖరి తీసుకుంటారన్నది వేచి చూడాల్సింది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు తమకు ఎమ్మెల్సీ స్థానం ఇవ్వాలని సిపిఐ కోరింది. సిపిఐ అగ్రనాయకత్వం కూడా కాంగ్రెస్ ముఖ్య నాయకులతో మాట్లాడారు. దీంతో ఆ పార్టీకి ఒక స్థానం కేటాయించారు. అభ్యర్థి ఎంపికపై ఇప్పటికే సిపిఐ రాష్ట్ర కార్యవర్గం చర్చిస్తుంది. ఆ పార్టీ తరఫున ఎమ్మెల్సీ ఆశావాహుల్లో నెల్లికంటి సత్యం, చాడ వెంక రెడ్డిలు ఉన్నారు. అయితే సిపిఐ పార్టీ కూడా ఈరోజు చర్చించిన అనంతరం మరుసటి రోజు అభ్యర్థి ఎవరు అనేది ప్రకటించనున్నారు.

# ప్రధాన రహదారి వెంట పోసిన మట్టి మతలబు ఏమిటి....?

## - చర్చనీయాంశంగా మారిన మట్టి కట్ట

## - హరితహారం చెట్ల అక్రమణ దేనికి సంకేతం....?

## - మట్టి కట్టపై పట్టించుకోని అధికారులు...?




మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని చీకటిమామిడి గ్రామ పంచాయతీ పరిధిలో మునుగోడు చౌటుప్పల్ ప్రధాన రహదారి వెంట హరిత హారం మొక్కల వెంబడి పోసిన మట్టి కట్ట మండలంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.గ్రామానికి చెందిన ఒక రైతు ప్రధాన రహదారి వెంట మట్టి కట్ట పోయడం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.ప్రధాన రహదారి వెంట హరిత హారం మొక్కల వెంబడి మట్టి కట్ట పోయడం బాగోలేదని స్థానికులు నుండి విమర్శలు వస్తున్నాయి. రైతు తన స్వలాభం కోసం ప్రధాన రహదారి వెంట మట్టి కట్ట పోయడం వలన రోడ్డు వెంట వెళ్ళే ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారనీ పలువురు అగ్రహం వ్యక్తం చేస్తూన్నారు.ఇట్టి మట్టి కట్ట వద్ద చిన్నపాటి మూల మలుపు ఉండటంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని గ్రామానికి చెందిన పలువురు ఆందోళన చెందుతున్నారు.ఇట్టి విషయంపై గ్రామానికి చెందిన పలువురు అధికారుల దృష్టికి తీసుకు వెళ్లిన పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని వాపోతున్నారు. ఇకనైనా జిల్లా, మండల అధికారులు చొరవ తీసుకుని అట్టి మట్టి కట్టను తొలగించి ప్రధాన రహదారి వెంట వెళ్ళే ప్రయాణికులకు ఇబ్బందులను తొలగించాలని కోరుతున్నారు.

# కన్నుల పండుగగా శ్రీ స్వర్ణగిరీశుడి కళ్యాణ మహోత్సవం



భువనగిరి, మేజర్‌న్యూస్ : కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్ర భాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు,ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ఠ దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్ధమును బంగారు బావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 7 గంటలకు అనంతనామధేయుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయ మానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను నిర్వహించారు.స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కొరకు సుదర్శన నరసింహ హవనం నిర్వహించారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సువర్ణభరిత వజ్రాభరణాలతో,సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# కొండ పైన రథోత్సవం సంబరాలు అంబరాన్నంటాయి







యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా తొమ్మిదవ రోజు రాత్రి రథోత్సవం సంబరాలు అంబరాన్నంటాయి. కొండపైన ప్రధాన ఆలయం చెంత ఆలయ తిరు మాడ వీధుల్లో శాస్త్రోత్తంగా రథోత్సవ తంతును నిర్వహించారు. ఆలయ పునర్ నిర్మాణం అనంతరం మూడోవసారి రథోత్సవ ఘట్టాన్ని కొండ పై నిర్వహించడంతో భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. శనివారం అమ్మవారిని పెండ్లాడిన నారసింహుడు లక్ష్మీసమేతుడై ప్రచార రథంలో ఆశీనులై యాదగిరిగుట్ట కొండ పై ఆలయ తిరువీధుల్లో ఊరేగుతూ భక్తులను తన్మయపరిచారు. వేదపారాయణాలు, అర్చకుల మంత్రోచ్చారణ లు, సన్నాయి మేళాలు, మంగళ వాయిద్యాల హోరులో రథోత్సవ ఘట్టం కన్నుల పండువగా సాగింది. లోకకల్యాణం కోసం లక్ష్మీదేవిని పెండ్లాడిన నృసింహుడి జంటను చూడటానికి స్థానికులు,భక్తులు పెద్దసంఖ్యలో తరలిరావడంతో ఆలయ పరిసరాలు సందడి రాత్రి 8.00 గం. మొదలైన రథోత్సవ మహాఘట్టం దాదాపు రెండు గంటల పాటు కొనసాగింది. రెండు గంటలపాటు ప్రచార రథంలో ఆశీనులైన లక్ష్మీసమేత యాదగిరీశుడు పట్టణ వీధుల్లో ఊరేగుతూ భక్తులను ఆనందపరవశంలో ముంచెత్తారు. రథోత్సవ ఊరేగింపులో పెద్దమొత్తంలో పాల్గొన్న యువకులు తమదైన శైలిలో నృత్యాలు, డ్యాన్సులు చేస్తూ సంబరాలు చేసుకున్నారు. మరోవైపు మహిళల కోలాట నృత్యం రథోత్సవ ప్రచార రథం ఊరేగింపులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రచార రథంలో యాదాద్రీశుడి జంట ఊరేగుతున్నంత సేపు భక్తుల జయజయ ధ్వానాలతో ఆలయ తిరు మాడ వీధులు మార్మోగాయి. “యాదగిరివాసా గోవిందా...యాదాద్రీశా గోవిందా” అనే నామస్మరణతో కొండ పై ఆలయ తిరువీధులు పెక్కటిల్లాయి. మరోవైపు రథోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా రాచకొండ సీపీ ఆదేశాల మేరకు పర్యవేక్షణలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడంతో రథోత్సవ ప్రచార రథం ఊరేగింపు మహాఘట్టం ప్రశాంతంగా ముగిసింది. భారీ బందోబస్తు నడుమ ప్రచార రథం ఊరేగింపు వేడుక ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రశాంతంగా ముగియడంతో పోలీసులు, ఆలయ సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. తమకు సహకరించిన స్థానికులకు, భక్తులకు పేరుపేరునా ధన్యవాదాలు పోలీసులు తెలిపారు.

సూర్య



### అనునిత్యం గ్రామ అభివృద్ధి కోసం తపన

# సమాజ సేవలో ముందున్న వెదిరే బ్రదర్స్

- ఎవరికి ఏ ఆపద వచ్చినా మేమున్నామంటూ భరోసా
- పేదింటి ఆడ పిల్లల పెళ్లిళ్లకు ఆర్థిక సహాయం చేస్తున్న వెదిరే బ్రదర్స్
- గ్రామ దేవత ముత్యాలమ్మ గుడి నిర్మాణానికి ఏడు లక్షలు విరాళం
- రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు మూడు లక్షల విరాళం
- మునుగోడు మండలంలో అనతి కాలంలోనే అందరి ప్రశంసలు పొందుతున్న వెదిరే బ్రదర్స్



మునుగోడు, మేజర్‌న్యూస్ : నవ సామాజిక వేత్తలుగా, ఈ సమాజంలో పేదరికంతో బాధ పడుతున్న వారిని, ఆకలితో అలమటిస్తున్న వారిని, అనాధలని, తల్లిదండ్రులు లేని పిల్లలని అక్కున చేర్చుకొని మేమున్నానంటూ భరోసా ఇస్తూ వారికి వెన్నుదన్నుగా, పేదల పక్షపాతిగా ఉంటూ ఎన్నో సేవ కార్యక్రమాలు గ్రామంలో చేస్తూ, ఎవరు ఆపదలో ఉన్నా ఆదుకుంటున్నారు. వారు చేస్తున్న సేవలకు గాను మండలంలోని ఎందరివో ప్రశంసలు పొందుతున్నారు. గ్రామంలో ఏ పేదవాడికి ఆపద వచ్చిన మేమున్నామంటూ ముందుకు వచ్చి భరోసా ఇస్తూ బాధ్యత తీసుకుంటున్న వెదిరే పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ మేఘా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి శివాలయం గుడి చైర్మన్ విజేందర్ రెడ్డి లపై నేటి దినపత్రిక సూర్య ప్రత్యేక కథనంతో మీ ముందుకు వచ్చింది. వివరాల్లోకి వెళ్ళితే మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన వెదిరె బ్రదర్స్ తమ తల్లి జ్ఞాపకార్థం వెదిరే పూలమ్మ పౌండేషన్ పేరుతో వివిధ సేవా కార్యక్రమాలు చేస్తూ అందరి మన్నలను పొందుతున్నారు. తమ తల్లి జ్ఞాపకార్థం వారి శక్తి మేరకు సహాయం చేస్తూ, పేదవారి కష్టాలను అవసరాలను తీరుస్తున్నారు. గ్రామంలో నిరుపేదలకు ఆర్థిక సాయం చేస్తున్నారు. కుటుంబంలో ఎవరైనా చనిపోతే వారి కుటుంబానికి అండగా ఉంటూ మనో ధైర్యాన్ని కల్పిస్తూ ఆర్థిక సహాయం చేస్తున్నారు. అదేవిధంగా అనారోగ్యంతో ఉన్నవారికి హాస్పిటల్లో ఖర్చులు భరించలేని వారికి కూడా మేమున్నామని ఆధైర్య పడొద్దు అంటూ ఆర్థిక చేయుతానందిస్తున్నారు. గ్రామంలో గ్రామ దేవత ఉండాలని ముత్యాలమ్మ గుడి నిర్మాణానికి ఏడు లక్షలు రూపాయల విరాళం అందజేసి గుడి నిర్మాణాన్ని పూర్తి చేసినారు. గ్రామంలో పేదింటి ఆడ పిల్లల పెళ్లిళ్లకు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేస్తున్నారు. మేము చదివిన స్కూలుకు ఏదో ఒకటి చేయాలనే దృఢ సంకల్పంతో ప్రైమరీ స్కూల్ కు రూ.40,000/- ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టి పూర్తి చేయించారు. హైస్కూల్‌లో స్టేజి నిర్మాణం,క్రీడలలో నైపుణ్యం సాధించదానికి విద్యార్థుల కోసం ఫుట్ బాల్, వాలీబాల్ కోర్టు మరియు రన్నింగ్ ట్రాక్ కొరకు 5 లక్షల రూపాయలు ఖర్చు చేసి పాఠశాలను అభివృద్ధి చేసినారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠాలు బోధించడానికి ఉపాధ్యాయురాలు లేకపోతే తమ సొంత నిధులతో ఒక విద్యా వాలంటీర్ ను నియమించి ఆ విద్యా వాలంటీర్‌కి నెలకు 15వేల రూపాయల చొప్పున 6 నెలలకు గాను 90 వేల జీతం ఫౌండేషన్ ద్వారా ఇటీవల అందజేశారు. గ్రామంలో యువత కొరకు కబడ్డీ కోర్టు,యువతను క్రీడల్లో ప్రోత్సహించడం కొరకు వారికి క్రీడా సామాగ్రి, క్రీడలకు సంబంధించిన దుస్తులు ఆర్థిక సాయం చేస్తున్నారు. గ్రామంలో వృద్దుల పింఛన్ల కొరకు, వితంతు పింఛన్లు, వికలాంగులకు పింఛన్లు, సీఎం రిలీఫ్ ఫండ్ కొరకు వీళ్ళు ముందుండి అధికారులతో మాట్లాడి, వారికి త్వరగా అందే విధంగా కృషి చేస్తున్నారు. గ్రామంలో వీధిలైట్ల కొరకు ఎమ్మెల్యేతో మాట్లాడి ఎమ్మెల్యే నిధులతో వీధిలైట్లను వేయించారు. గ్రామంలో బస్టాప్ చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం కోసం మూడు లక్షల రూపాయలు ఖర్చు చేశారు. కొంపల్లి గ్రామ శివాలయం చైర్మన్ గా బాధ్యతలు చేపట్టి శివాలయ జాతర ఖర్చు కొరకు ప్రతి సంవత్సరం లక్ష రూపాయలు వారి ఫౌండేషన్ నుంచి ఇస్తున్నారు.అప్పటి నుంచి శివాలయం గుడి ఆదాయం పెంచుతూ వస్తున్నారు. ఈ సంవత్సరం 80 వేల రూపాయలు అత్యధిక ఆదాయముతో అందరూ మన్నలను పొంది దేవుడి అనుగ్రహం పొందారు. ఈ గుడిని ఎండోమెంట్ పరిధిలోకి తీసుకు వచ్చి, గుడిని ఇంకా చాలా గొప్పగా అభివృద్ధి చేయాలనేదే నా ప్రధాన కర్తవ్యం అని గుడి చైర్మన్ విజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. కొంపెల్లి గ్రామంతో పాటు మునుగోడు మండలం చుట్టుపక్కల గ్రామాలలో ఎవరికి ఏ ఆపద వచ్చినా మేమున్నామంటూ సహాయం చేస్తున్నారు.ఫౌండేషన్ నుంచి చేసే సేవా కార్యక్రమాల్లో భాగంగా ఇటీవల గ్రామానికి చెందిన సంకు లావణ్య భర్త యాదగిరికి అనారోగ్యంతో హైదరాబాద్ ఉస్మానియా హాస్పిటల్‌లో ఉంటే వెదిరె విజేందర్ రెడ్డి హాస్పిటల్‌కి పోయి పరామర్శించి బాగోగులు అడిగి మీకు మేమున్నామంటూ, అధైర్య పడొద్దని భరోసా కల్పిస్తూ భవిష్యత్తులో కూడా ఆదుకుంటామని చెప్పి వారికి వైద్య ఖర్చుల నిమిత్తం తక్షణమే 20,000/- రూపాయలు ఆర్థిక సహాయాన్ని వెదిరే శ్రీనివాస రెడ్డి, వెదిరే మేఘారెడ్డి, వెదిరె విజేందర్ రెడ్డి అందించారు. నిత్యం ప్రజా సేవకే అంకితం అయి గ్రామాభివృద్ధికి సేవలు చేస్తున్న వెదిరే బ్రదర్స్ సేవలను మరువలేనివి అని మండలం వ్యాప్తంగా పలువురు అభినందలు తెలిపుతున్నారు.

# వైభవోపేతంగా శ్రీ శ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు







భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని కనుముక్కల గ్రామంలో శ్రీ శ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి 22వ వార్షిక బ్రహ్మోత్సవాలను ఆలయ నిర్మాణ కర్త, చైర్మన్, మాజీ జడ్పిటిసి కోట మల్లారెడ్డి పుష్పలత ఆధ్వర్యంలో వైభవోపేతంగా నిర్వహించారు. ఆదివారము నిత్య హోమము, పూర్ణాహుతి, బలిహరణం, చక్రస్నానము కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు పాక నరసింహ యాదవ్, అధ్యక్షులు కోట అంజిరెడ్డి, గట్టు పాండురంగారెడ్డి, రంగ మధు, నూకల లింగస్వామి యాదవ్, కోట భూపాల్ రెడ్డి, మట్టిపల్లి ఐలయ్య యాదవ్, వేణుగోపాల చారి, మంచాల నవీన్, నెలికంటి లింగస్వామి యాదవ్, దిలీప్, సత్తిరెడ్డి, కోట చంద్రారెడ్డి, వెంకటేష్, పురుషోత్తం రెడ్డి, లత, మంజుల, భార్గవి, పారిజాత తదితరులు పాల్గొన్నారు.

# సాహిత్య సృజనలో మేటి తూర్పు మల్లారెడ్డి

### ఆచార్య లక్ష్మీనారాయణ



భువనగిరి మేజర్ న్యూస్ : తెలుగు సాహిత్య సృజనలో తనదైన ప్రతిభను చాటుతూ వచ్చే తరాలకు మార్గదర్శిగా నిలిచిన గొప్ప కవి డాక్టర్ తూర్పు మల్లారెడ్డి అని విశ్రాంత ఆంగ్లాచార్యులు ఆచార్య లక్ష్మీ నారాయణ అన్నారు. ఆదివారం భువనగిరి ఎస్.ఎల్ ఎన్. ఎస్ డిగ్రీ కళాశాలలో జరిగిన డాక్టర్ తూర్పు మల్లారెడ్డి శతకం యాదగిరి నరసింహ శతకం ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని పుస్తకావిష్కరణ చేసి ప్రసంగించారు.తెలుగు భాషా సాహిత్యాల బోధనలో తన విద్యార్థులను గొప్పగా తీర్చి దిద్దిన ఘనత మల్లా రెడ్డి కే దక్కుతుందని అన్నారు.కవిత్వం రాసినా,విమర్శ రాసినా, ఉపన్యాసం ఇచ్చినా అందులో ఆయన ప్రత్యేకత ఉంటుందన్నారు.కళాశాల గౌరవ కార్యదర్శి డాక్టర్ టి. ఎన్.వంశ తిలక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ ఎన్.శ్రీనివాస్,శతావధాని డాక్టర్ మలుగ అంజయ్య,ప్రఖ్యాత పద్యకవులు దోరవేటి చెన్నయ్య,డాక్టర్ నలవోలు నరసింహా రెడ్డి,దేవినేని అరవింద రాయుడు, వాకిటి రాంరెడ్డి, గుమిడెల్లి వెంకన్న, రెబ్బ మల్లికార్జున్, విశ్రాంత ప్రధానాచార్యులు శ్రీనివాస్,రాజనీతి శాస్త్ర ఉపన్యాసకులు బుచ్చయ్య ,సామ మల్లారెడ్డి ,కమలాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పద్య కవితా పఠనం నిర్వహించారు..ఇందులో పాలకుర్తి రామమూర్తి, బండిరాజుల శంకర్, మేరుగు మల్లేశం,గోధుమకుంట పోచయ్య,దేవినేని అరవింద రాయుడు, డాక్టర్ పాండాల మహేశ్వర్ గౌడ్,శిఖ గణేష్, గుమిడెల్లి వెంకన్న ,రాపోలు అరుణాస్వామి కవితా పఠనం చేశారు. పద్య కవులు ఘనంగా సన్మానించారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం : వెల్లంకి పురుషోత్తం రెడ్డి



భువనగిరి మేజర్‌న్యూస్ : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందామని స్నిగ్ధకాలనీ హౌస్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం కాలనీలో పరిశోధన పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత కాలనీగా ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో రహదారుల్లో ఖాళీ స్థలాల్లో పడవేసినటువంటి ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలను తొలగించడం జరుగుతుందన్నారు. కాలనీ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగాఉంచుకోవడంతో పాటు ప్లాస్టిక్ వినియోగం పూర్తిగా మానివేయాలని సూచించారు. అందులో భాగంగా త్వరలో ప్లాస్టిక్ రహిత బ్యాగులను తయారు చేయించి బ్యాగులను తయారు చేయించి పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రఘుపతి, అధికారి వెల్లంకి పురుషోత్తం రెడ్డి, డైరెక్టర్లు రత్న బాలరాజు, కాలనీ సభ్యులు కృష్ణయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రైవేట్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలి

### – తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గొట్టె నాగరాజు



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః రాష్ట్రంలోని ప్రైవేట్ టీచర్స్ సమస్యలను పరిష్కరించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గొట్టె నాగరాజుయాదవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం పట్టణంలోని టౌన్‌హాల్‌లో జరిగిన ప్రైవేట్ టీచర్స్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రైవేట్ టీచర్స్‌కు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింప జేయాలని, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,జిల్లా కలెక్టర్,ఆర్డీవో, తహసీల్దార్,మున్సిపల్ కమిషనర్, మున్సిపాలిటీ చైర్మన్,వైస్ చైర్మన్‌లకు వినతిపత్రాలు అందచేసినట్లు తెలిపారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రైవేట్ టీచర్ల సమస్యలను సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకవెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ సభ్యులకు ఐడి కార్డులు అందచేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొట్టె నాగమణి,జిల్లా అధ్యక్షులు మన్నెం నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి మందుల రాంబాబు,జిల్లా ఉపా. ధ్యక్షులుప్రకాష్,జిల్లా నియోజకవర్గ అధ్యక్షులు శ్రీనివాసచారి, ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, విజయ్‌కుమార్,ప్రచార కార్యదర్శి కవిత, సహాయ కార్యదర్శులుగా నాగేంద్రబాబు,సునీత,వీరబాబు, కోటేశ్వరరావు, సభ్యులు సరిత,నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

# రెండు లక్షల రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు చేయాలి

### 9హెచ్ఎన్ఆర్ 10 మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

మిర్యాలగూడ,టౌన్,మేజర్‌న్యూస్ః కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్న హామీని పూర్తి స్థాయిలో రైతులకు రుణమాఫీ అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిల్లా కనకయ్యలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సిపిఐ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల మహాసభ ఎర్రబోతు పద్మ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘాన్ని గ్రామస్థాయి నుండి బలోపేతం చేస్తూ మండల మహాసభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు మేలు కోరినట్లయితే పంటల భీమా పథ కం అమలు చేస్తే రైతులు నష్టపోయే పరిస్థితి ఉండదన్నారు. రైతుభరోసా ఇప్పటి వరకు అమలు కాలేదని వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరుగ్యారెంటీ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నారు. గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు మహాసభలు నిర్వహించి రైతులను కలుపుకుని రైతుల సమస్యల మీద ప్రభుత్వాలపై పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈ నెల 18వ తేదీన దేవరకొండ నియోజకవర్గంలోని చింతపల్లిలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మహాసభ జరుగుతుందన్నారు. మహాసభలో రైతుల సమస్యలను చర్చించి భవిష్యత్తు కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.మహాసభకు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ, ఉపాధ్యక్షులు ఉజ్జిని యాదగిరిరావు హాజరు కానున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో గువ్వల వెంకటయ్య, కట్ట ఇదయ్య, బంటు బుచ్చయ్య, బంటు రాజేశ్వరీ,మట్టయ్య, దుర్గమ్మ, షమీం,కృష్ణయ్య, అంజమ్మ, సైదమ్మ,నీలమ్మ,రాములు పాల్గొన్నారు.



# ప్రజాసమస్యల పరిష్కారానికై సిపిఎం ఆధ్వర్యంలో పోరుబాట



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్ న్యూస్ః మండలంలోని ప్రజాసమస్యల పరిష్కారానికై సిపిఎం ఆధ్వర్యంలో ఈనెల 10 నుండి 25 వరకు తలపెట్టిన పోరుబాట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి పోసన బోయిన హుస్సేన్ పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని గోపాలపురం గ్రామంలో జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పాలకులు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలం చెందారని విమర్శించారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, పెన్షన్లు, రేషన్‌కార్డులు వంటి ప్రజలు ఎదుర్కొంటు న్న సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకరావడానికి ప్రతి గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించి వ్యక్తిగతంగా దరఖాస్తులను అధికారులకు అందచేయాలని పేర్కొన్నారు. రైతుభరోసా నిధులు రైతులకు చె ల్లించకపోవడంతో రైతులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ఈ నెల 26వ తేదీన కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి ప్రజలు తమ వ్యక్తిగతంగా దరఖాస్తులను అందచేస్తామన్నారు. సిద్ధిల వెంకటయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో చీకూరి తిరపయ్య,పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, చందాల భిక్షం,షేక్ సైదా, నెట్టె వెంకటేశ్వర్లు, మాదూరి నరసింహాచారి, వెల్లంశెట్టి వీరస్వామి,ఆవుల సైదులు, వీరమల్ల చిన్న సాయిలు పాల్గొన్నారు.

# గ్రంథాలయం పార్టుటైం స్వీపర్స్ రాష్ట్ర కమిటీ ఎన్నిక



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః గ్రంథాలయం పార్టు టైం స్వీపర్స్ రాష్ట్ర కమిటీని రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎలగందుల శ్రీనివాస్, పెద్దల సమక్షంలో కమిటీని ఆదివారం ఎన్నుకోవడం జరిగింది. గ్రంథాలయం పార్టు టైం స్వీపర్స్ రాష్ట్ర కమిటీ అధ్యక్షులుగా పిట్టా హుస్సేన్,ప్రధాన కార్యదర్శిగా కస్తాల మధు, ఉపాధ్యక్షులుగా చింతకింది ఎల్లం, అంకుష్‌కుమార్, కోశాధికారిగా ఖమ్మంపాటి మధుసూదన్, సహాయ కార్యదర్శిగా సయ్యద్ సలీం, చెరుకుపల్లి స్వామి,మరికొంత మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నట్లు గ్రంథాలయ పార్టు టైం స్వీపర్స్ తెలిపారు.

# విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభోత్సవం



చింతలపాలెం,మేజర్‌న్యూస్ః మండల కేంద్రంలోని ముస్లిం బజార్‌లో లోవోల్టేజీ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజలు విద్యుత్‌శాఖ అధికారులకు తెలియచేయడంతో ఆదివారం 100 కె.వి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేయించి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యుత్‌లైన్ మెన్ వీరబాబు, జూనియర్ లైన్‌మెన్ శ్రీను, విద్యుత్‌శాఖ అధికారులను ప్రజలు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ నీటి సంఘం చైర్మన్ పంతుల్ జానీ, యాకూబ్, ఇస్మాయిల్,

# శ్రీ సీతారామాంజనేయస్వామి మొదటి వార్షికోత్సవం

### పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడటౌన్,మేజర్‌న్యూస్ః మండలంలోని గూడూరు గ్రామంలో వేంచేసి యున్న శ్రీ సీతారామాంజనేయస్వామి దేవస్థానం ప్రథమ వార్షికోత్సవంలో మిర్యాల గూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ రైతులు, ప్రజలు పాడిపంటలతో సుభిక్షంగా, ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో చింత శ్రీనివాస్‌రెడ్డి, మట్టపల్లి సైదయ్యయాదవ్, ధనావత్ చిట్టిబాబునాయక్, జొన్నలగడ్డ రంగారెడ్డి, చౌగాని భిక్షంగౌడ్, పీసీకే ప్రసాద్,గిరి,మల్లయ్య,కంపసాటి శ్రీనివాస్, మధుసూదన్, సాగర్ భాస్కర్,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి



హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ ః మార్చి 14న తేదీన జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ నాయకులు షేక్ హసన్‌మియా, గాజనబోయిన సైదులు యాదవ్‌లు పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జనసేన పార్టీ తెలంగాణ ఇంచార్జి వేమూరి శంకర్‌గౌడ్, నల్లగొండ జిల్లా ఇంచార్జి మేకల సతీష్‌రెడ్డి ఆదేశాల మేరకు జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఛలో పీఠాపురం పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 14, 2014న పార్టీ స్థాపించిన నాటి నుండి నేటి వరకు పవన్‌కళ్యాణ్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ ఎన్నో ప్రజా పోరాటాలు చేయడంతో ప్రజల మద్దతుతో వందశాతం గెలుపు సాధించి చరిత్ర సృష్టించిందన్నారు.ఆవిర్భావ దినోత్సవాన్ని విజయోత్సవ ఆవిర్భావ దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సత్యం, ఉదయ్, నాగరాజు,అల్లావుద్దీన్, పవన్, చిలకరాజు గోపి,ములకలల్లి హరి,ప్రవీణ్,వేణు, పుష్ప పాల్గొన్నారు.

# కామ్రేడ్ బోస్ ఆశయాలు సాధిద్దాం

గరిడేపల్లి,మేజర్‌న్యూస్ః కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ రవన్న ఆశయాలను సాధిద్దామని ఐఎఫ్‌టియూ నాయకులు కామళ్ల శ్రీను అన్నారు. ఆదివారం మండలంలోని గడ్డిపల్లి గ్రామంలో కామ్రేడ్ రవన్న 9వ వర్ధంతి పోస్టర్‌ను ఆయన పార్టీ నాయకులతో కలసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ రవన్న ప్రతిఘటన పోరాట వారసత్వం పునికి పుచ్చుకుని నూతన ప్రజాస్వామ్య విప్లవం కోసం దేశంలో పెట్టుబడిదారి, భూస్వామ్య వ్యవస్థ బడా కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం చేసి ప్రజా ఉద్యమాలను ఎన్నో నిర్మించారన్నారు. చిన్న తనంలో విద్యార్థి నాయకుడిగా, పిడిఎస్‌యూలో చురుకైన పాత్ర పోషించారన్నారు. అంచలంచెలుగా ఎదిగి సిపిఎం(ఎల్) న్యూడెమోక్రసీ పార్టీలో కేంద్ర కమిటీ సభ్యునిగా, పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఎదిగాడన్నారు.48 సంవత్సరాలు అజ్ఞాత జీవితాన్ని గడిపారని ఆయన అన్నారు. ఈ నెల 11వ తేదీన సిపిఎం(ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మంలో 9వ వర్ధంతి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వర్ధంతి సభలో ప్రజాస్వామికవాదులు, కవులు, కళాకారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో అనంతు లింగయ్య, తండు శ్రీనివాస్, పెండెం వీరస్వామి,కారింగుల సతీష్, చింతమల్ల అంజయ్య, గునగుంట్ల గోపయ్య,షేక్ అత్తార్, సైదులు, సైదులు పాల్గొన్నారు.

# సర్వ మతాల సంగమం సాగర్ మాత పుణ్యక్షేత్రం

## కోరిన కోరికలు తీర్చే తల్లి సాగర్ మాత పుణ్యక్షేత్రం







నాగార్జునసాగర్ మేజర్‌న్యూస్ : సర్వ మతాల సంగమం సాగర్ మాత. ఆదివారం ఆలయ విచారణ గురు శ్రీ పాంమీశెట్టి జోసెఫ్ బాలసాగర్ రెక్టర్ ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ లోని కృష్ణానది తీరాన వెలసిన మేరీ మాత ఆలయం వద్ద మూడవరోజు కొనసాగే ఉత్సవాలు చివరి రోజు కానున్నాయి. దశాబ్దాల కాలంగా సర్వ మతాల సంఘమంగా ఆధ్యాత్మిక భావాలకు ప్రతికగా వెలుగొందుతుంది. నాగార్జునసాగర్ రైట్ బ్యాంక్ గల ప్రముఖ పుణ్యక్షేత్రమైన సాగర్ మాత దేవాలయానికి రాష్ట్రంలో ప్రత్యేక స్థానం ఉంది కోరికలు తీర్చే తల్లిగా సాగర్ మాతను భక్తులు కొలుస్తారు. సాగర్ నది ఒడ్డున వేలిచిన మేరీ మాతను సాగర్ మాత పేరుతో క్రైస్తవులతో పాటు హిందూ ముస్లిం మతాల వారి నీరాజనాలు సైతం అందుకుంటుంది. ధూప దీప నైవేద్యాలు కొబ్బరికాయలు కొట్టడం అగరబత్తీలు వెలిగించడం హారతి తలనీలాలు సమర్పించడం జరుగుతుం ది. ప్రతి సంవత్సరం రెండు తెలుగు రాష్ట్రాల నుంచి కూడా లక్షలాదిగా భక్తులు తరలివచ్చి సాగర్ మాత మందిరాన్ని దర్శించుకుంటారు. ఆది వారం దివ్య బల్లి పూజ. నూతన గురు నిలయం ప్రారంభోత్సవం. మహాగణ సమిష్టి దివ్యబలి పూజ. డాక్టర్ చిన్న బత్తిని భాగ్యయ్య గుంటూరు పీఠాధిపతులు. గోరట్ల ధ్వ న్వేష్ కర్నూల్ పీఠాధిపతి .డాక్టర్ పిల్లి ఆందోని దాస్ నెల్లూరు పిఠాధిపతులు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన గురువులు పూజలో పాల్గొన్నారు. కోలాటం సాగర్ మాత రథోత్సవం బాణసంచా కార్యక్రమం తప్పిపోయిన కుమారుడు బైబిల్ నాటకం కార్యక్రమాలతో ముగుస్తుంది

# బిబిఎం ఎలక్ట్రిక్ బైక్‌లను వినియోగించుకోవాలి



నల్లగొండ రూరల్, మేజర్‌న్యూస్ : బిబిఎం ఎలక్ట్రిక్ వాహనాలను వినియోగించుకొని వాహన దారులు పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని డబ్బులను ఆదా చేసుకోవాలని ఐబీసీ ఛానల్ చైర్మన్ శైలజ, నల్లగొండ మున్సిపల్ వైస్ చైర్మన్ అవ్వకూడ రమేష్ అన్నారు. ఆదివారం నల్లగొం పట్టణంలోని ఎస్‌పిజి మార్కెట్ మున్సిపల్ కాంప్లెక్స్ షాప్ నెంబర్ 4లో బిబిఎం ఎలక్ట్రిక్ బైక్ షో రూమ్‌ను వారు ప్రారంభించి మాట్లాడారు పట్టణంలో బిబిఎం కంపెనీ వివాహనాలను అందుబాటులో ఉంచడం అభినంద నీయమని అన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియో గం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా షోరూం నిర్వాహకులు చరణ్ మాట్లాడుతూ షోరూం ప్రత్యేకతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాలకూరి రవి గౌడ్ టిఆర్ఎస్ నాయకులు కరీం పాషా బిబిఎం కంపెనీ నిర్వాహకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ పునఃనిర్మాణానికి శంకుస్థాపన



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః పట్టణ పరిధిలోని గోవిందాపురంలో గల శ్రీ హనుమత్ లక్ష్మణ సహిత శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ పునఃనిర్మాణానికి ఆదివారం భూమిపూజ శంకుస్థాపసనను అర్చకులు శ్రీ నరగిరినాధుని రాఘవాచార్యులు,రంగభట్టాచార్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు.వేలాదిమంది భక్తులు పెద్ద ఎత్తున తరలిరాగా వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య శంకుస్థాపన కార్యక్రమం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. మొదటగా గణపతిపూ, పుణ్యాహవాచనం వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.హోమం చేశారు.భక్తుల ఆధ్యాత్మిక వాతావరణంలో రామాలయం శంకుస్థాపస కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. కార్యక్రమం లో ఆలయ కమిటీ చైర్మన్ ఇట్టిమళ్ల శ్రీనివాస్‌జ్యోతి, ప్రధాన కార్యదర్శి బొలెద్దు ధనమ్మజైలు, కోశాధికారి ఉదారి రంజిత్‌అనూష,ఇట్టిమళ్ల బెంజిమెన్‌తిరుపమ్మ, వివిధ పార్టీల నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాముల శివారెడ్డి, దొంతగాని శ్రీనివాస్, కోల నాగేశ్వరరావు, గుర్రం చినవెంకటరెడ్డి,తాటి వెంకటరెడ్డి, తాటి శేఖర్‌రెడ్డి, కొట్టు బాబు, బాచిమంచి చంద్రశేఖర్‌రావు, దేవరం రవీందర్‌రెడ్డి, గినిరెడ్డి వెంకటరెడ్డి, ఓరుగంటి నాగేశ్వరరావు,దాసా నాగేశ్వరరావు,స్వామి నరసింహారావు, అరవిందరెడ్డి, డాక్టర్ సుధశ్రీపతి, దాసరి సుభాష్, రవికృష్ణ, చంద్రశేఖర్, వీసం భిక్షం,తండు సాయిరాం, పులిచింతల సత్యనారాయణరెడ్డి, వెంకటరెడ్డి, దాసరి రాములు, కామళ్ల క్రాంతి, ముడుసు పాపారావు,ఇట్టిమళ్ల రవి, దాసరి రాంబాబు, కోలపూడి రాజేష్, ఇట్టిమళ్ల రామ కృష్ణ, జానకిరాములు, బొలెద్దు నారాయణ, పాశం నరసింహారావు,కోటమ్మ, రాయల వెంకటేశ్వర్లు, అసోదు శ్రీనివాస్, పాలడుగు ధనుంజయ్, బండి భాస్కర్, బొప్పని రాజు, జెట్టి ప్రసాద్, రెంటాల కోటి, కాంతయ్య,పల్లపు రామకృష్ణ, ముడుసు నరసింహారావు,తెలగమల్ల మధు పాల్గొన్నారు.

# ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ వెంటనే చేయాలి

## యాతాకుల రాజన్న మాదిగ



సూర్యాపేట రూరల్, మేజర్‌న్యూస్ ః ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ వెంటనే చేపట్టాలని ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చింత వినయ్ బాబు మాదిగ అధ్యక్షతన నిరవధిక దీక్షలు చేపట్టిన సందర్భంగా ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. మహాజననేత, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో గత 30 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేసి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను సుప్రీం కోర్టు ద్వారా సాధించారన్నారు. అందుకు తెలంగాణ ముఖ్యమంత్రి అసెంబ్లీలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. మాజీ జస్టిస్ షమీమ్ అక్తర్ ఏకసభ్య కమీషన్ నివేధిక ఆధారంగా ఎస్సీ రిజర్వేషన్లు ఏబిసిలుగా వర్గీకరిస్తూ కొన్ని లోపాలతో నివేధిక ఇవ్వడం జరిగింది అన్నారు. వాటిని సవరించమని మందకృష్ణ మాదిగ కోరగా మార్చి 10 వరకు ప్రభుత్వం గడువు ఇచ్చిందన్నారు. కానీ ఇవేవి పూర్తి కాకుండానే గ్రూప్ 1, 2, 3, ఇతర డిపార్టుమెంట్‌లలో ఉద్యోగ నియామ కాలను చేపట్టడం వల్ల మాదిగ, మాదిగ ఉపకులాలకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం అయ్యేంత వరకు ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ దీక్ష శిభిరాన్ని ఎంఈఎఫ్ రాష్ట్ర కోశాధికారి చింత జాన్‌విల్సన్ మాదిగ, మాదిగ ఉద్యోగుల సమైక్య సూర్యాపేట జిల్లా అధ్యక్షులు వల్లపట్ల కృష్ణ మాదిగ దీక్షను విరమింప జేశారు. ఈ దీక్షలో కూర్చున్న వారిలో ఎంఆర్‌పిఎస్, ఎంఇఎఫ్ సమన్వయకర్త చిన్న శ్రీరాములు మాదిగ, ఎంఆర్‌పిఎస్ జాతీయ కార్యదర్శి బొజ్జ సైదులు మాదిగ, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు బోడ శ్రీరాములు మాదిగ, మాదిగ కౌన్సిలర్ల ప్రతినిధుల సంఘం వల్దాస్ జానీ మాదిగ, ఎంఆర్‌పిఎస్ సూర్యాపేట పట్టణ, రూరల్ అధ్యక్షులు బొజ్జ వెంకన్న మాదిగ, తాటిపాముల నవీన్ మాదిగ, జిల్లా కార్యదర్శి బొడ్డు విజయ మాదిగ, పడిదల సోమన్న మాదిగ, జిల్లా నాయకులు చింత వెంకన్న మాదిగ, నియోజక వర్గ ఇంచార్జి గంట బిక్షపతి మాదిగ, కత్తి మోహన్ మాదిగ, జ్యోతిబాబు మాదిగ, మీసాల సందీప్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 12 నుండి 14 వరకు

# శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి జాతర మహోత్సవాలు

## – ఆలయ కమిటీ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు



వేములపల్లి, మేజర్‌న్యూస్ ః ఈ నెల 12 నుండి 14 వరకు మండలంలోని ఆమనగల్లు గ్రామంలో ఉన్న శ్రీ పార్వతీ రామలింగేశ్వరస్వామి జాతర మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం ఆలయ ప్రాంగరణంలోని జాతరకు సంబంధించిన వాల్‌పోస్టర్, ప్రచారరథాలను ఆలయ కమిటీ సభ్యులను కలసి ఆవిష్కరించారు. ఈ సందరభంగా ఆయన మాట్లాడుతూ వందల సంవత్సరాల క్రితం నుండి గ్రామంలో కొలువై ఉన్న శ్రీరామలింగేశ్వరస్వామి జాతర మహోత్సవాలు ప్రతి ఏడాది అంగరంగ వైభవంగా జరుగుతున్నట్లు తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే జాతరకు వివిధ ప్రాంతాల నుండి భక్తులు వస్తుంటారని తెలిపారు. జాతర సందర్భంగా రాష్ట్ర స్థాయి పురుషుల కబడ్డీ పోటీలు, ఎడ్ల పందేలు, ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి మహిళా కోలాటం, డప్పు ప్రదర్శన,క్యారమ్స్,చెస్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 12న స్వామివారికి గణపతిపూజ, రుద్రాభిషేకం,13 స్వామిఅమ్మవార్లను పెళ్లి కుమారుడిని, పెళ్లి కూతురిగా అలంకరించుట,స్వామివార్ల కళ్యాణం, అగ్నిగుండాలతో పాటు భద్రకాళీ అమ్మ వారికి బోనాలు సమర్పణ కార్య క్రమం ఉం టుంద న్నారు. స్వామి అమ్మ వార్ల ఊరే గింపు కార్యక్ర మం, జబర్ధస్ బృందం టీమ్ ఆది,శాంతిస్వరూప్ సింగర్లచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఐఎన్‌టియూసి రాష్ట్ర కార్యదర్శి బంటు చొక్కయ్యగౌడ్;

# రైతులకు సాగు నీరందించాలి

**- రైతుల ఎండిన పంట పొలాలకు ఎకరాకు రూ.30 వేలు ఇచ్చి ఆదుకోవాలి**

**- బిఆర్ఎస్ మండల నాయకులు గాడుదుల రజిత లింగరాజు యాదవ్**



నూతనకల్, మేజర్‌న్యూస్ : ఎస్సారెస్పీ కాలువ ద్వారా నీటిని విడుదల చేసి రైతులకు సాగునీరు అందించి రైతుల పంట పొలాలు ఎండి పోకుండా ప్రభుత్వం జాగ్రత్త వహించాలని బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు గాడుదుల రజిత లింగరాజు యాదవ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాల పాలనలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించిందని,కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన నాటి నుండి నేటి వరకు చుక్క నీటిని అందించ లేదని పంట పొలాలు ఎండిపోతున్న రైతులను ఆదుకునే దిశగా ఎలాంటి ప్రయత్నాలు చేయకుండా నిమ్మకు నీరు ఎత్తిన చందంగా వ్యవహరిస్తుం దన్నారు. బిఆర్ఎస్ పార్టీసాగునీరు అందించడంతో పాటు రైతు భరోసా, రుణమాఫీ వంటి పథకాలను ఎప్పటికప్పుడు అందించిందని, ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిందని పేర్కొన్నారు. ఇప్పుడు అధికారంలో ఉన్న నాయకులు మండలం నుండి నియోజకవర్గం వరకు ఏ ఒక్కరు కూడా రైతుల గోసను పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మోసపూరిత 420 వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి ఏ ఒక్క వాగ్దానాన్ని సంపూర్ణంగా అమలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సాగు మీరు అందించక పోవడంతో వేల ఎకరాలు పంట పొలాలు ఎండిపోయాయని సాగునీరు అందక ఎండిపోయిన పంట పొలాలకు నష్టపరిహారం ఎకరాకు 30 వేల రూపాయల చొప్పున అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఇరుగు అంజయ్య, మాజీ వార్డు సభ్యులు శీలం నారాయణ, కొమ్మనబోయిన అనిల్, గౌడిచర్ల లింగయ్య, దంతాల రామస్వామి, సీనియర్ నాయకులు కృష్ణమాచారి, లింగన్న, మోజేష్, సైదులు, నాగరాజు, రాజయ్య, సతీష్, ఉమేష్, నరేష్, హరీష్, వెంకన్న, బిక్షం, అశోక్, శ్రీను పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట స్వామివారిని అవమానపర్చిన మంత్రులు

**- స్వామి కళ్యాణోత్సవానికి మంత్రులు రాకపోవడం సిగ్గుచేటు**

**- స్వామివారిమీద ప్రభుత్వానికి భక్తి లేదు**

**- ఏ హెూదాతో బీర్ల శంకర్ ప్రభుత్వ పట్టు వస్త్రాలు సమర్పించారు.**

**- బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య**



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవ కల్యాణానికి రాష్ట్ర మంత్రులు రాకపోవడం స్వామివారిని అవమాన పరచడమేనని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య ఆరోపించారు. 15 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో యాదగిరిగుట్ట స్వామి వారిని తీవ్ర అవమానం జరుగుతుందని అన్నారు. గుట్ట అభివృద్ధికి ఒక్కపైసా నిధులు కేటాయించపోగా స్వామి ఉత్సవాలలో అవమాన పరిచే విధంగా స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఈఓ భాస్కర్ రావు వ్యవహరిస్తున్నారని తెలిపారు. శనివారం జరిగిన తిరు కళ్యానోత్సవం లో ప్రభుత్వం తరపున అందజేసే ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పణలో బీర్ల శంకర్, ఈరసారపు యాదగిరిగౌడ్ ఏహెూదాలో పాల్గొన్నారో చెప్పాలన్నారు. ప్రతి సారి పట్టువస్త్రాలు స్వామి వారికీ సమర్పించే క్రమంలో మండపం పై కాకుండా అర్చకులు కిందికి దిగి స్వీకరిస్తారని అన్నారు. కానీ ఇందుకు విరుద్ధంగా స్వామి వారి మండపాన్ని ఎక్కి ఇవ్వడం పట్ల భక్తుల మనోభావాలు దెబ్బతినేలా ఉందన్నారు. గత పదేళ్ల తెరాస పాలనలో స్వామి వారి కల్యాణానికి ముఖ్యమంత్రి, దేవాదాయ శాఖ మంత్రి, ఇతర జిల్లా మంత్రులు పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక నిర్వహించే వారని అన్నారు. కానీ ఈసారి కళ్యాణం మాత్రం మంత్రులు లేకుండా జరిగిందని ఇది స్వామివారిని అవమానించడమే నని అన్నారు. ఈ కార్యక్రమంలో నార్మూల్ మాజీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి, పాల సంఘం చైర్మన్ మారెడ్డి కొండల్ రెడ్డి, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గుణగంటి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీమహావిష్ణుమూర్తి అలంకారంలో

# స్వర్ణ గరుడ వాహనంపై యాదగిరిశుడు





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా 9వ రోజు శ్రీమహావిష్ణు అలంకారంలో స్వర్ణ గరుడ వాహనసేవపై ఆలయ తిరుమాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులకు యాదగిరిశుడు దర్శనమిచ్చాడు. శ్రీమహావిష్ణుమూర్తి అలంకారంలో స్వర్ణ గరుడ వాహనంపై ఆలయ తీరు మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులను కనువిందు చేసాడు లక్ష్మీ నరసింహుడు.వజ్ర వైఢూర్యాలు ధరించిన లక్ష్మీ సమేత నరసింహుడు ఆలయ తిరుమాడవీధులో ఊరేగుతూ దగదగ మెరిసిపోయారు. రాత్రి లక్ష్మీ నరసింహుడి దివ్య విమాన రథోత్సవం.

# స్నేహితుని కుటుంబానికి చేయూతనిచ్చిన పూర్వ మిత్రులు



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని రెడ్లపాక గ్రామానికి చెందిన జువ్వగాని శ్రీనివాస్ గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు శ్రీనివాస్ తో చదువుకున్న తోటి మిత్రులు తమకు తోచిన సహాయ సహకారాలు అందజేసి దాదాపుగా 61 వేల రూపాయలు ఆదివారం శ్రీనివాస్ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించి అందజేశారు ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ శ్రీనివాస్ గౌడ్ చనిపోవడం చాలా బాధాకరమని రాబోయే రోజుల్లో శ్రీనివాస్ గౌడ్ పిల్లలకు కుటుంబానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని చిన్ననాటి మిత్రులు ఒకరికి ఒకరు సహకరించడంలో ముందు ఉండడం చాలా సంతోషమని ఈ కార్యక్రమంలో పాల్గొని సహాయ సహకారాలు అందించిన మిత్రులందరికీ ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో సయ్యద్ సలీమ్ పాష, ఏడవెల్లి అనిల్, పోతుగంటి శేఖర్, కాసుల సంజీవ, రాస శ్రీశైలం, దండ శ్రీను, చిర్ర చంద్రి, దేశపాక అశోక్, వడ్డేపల్లి విజయ్, కొల్లోజు శ్రీనివాస్, గోపగోని వెంకటెశ్, పాల్వంచ గణేష్, సిరికొండ శ్రీను, దేశపాక సుదర్శన్, దంతూరి విజయ్, దంతూరి నర్సింహ్మా పాల్గొన్నారు.

# గురవయ్య గౌడ్ మృతి బాధాకరం

**- దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం పోలేపల్లి రాంనగర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు ఉకోండి యాదగిరి గౌడ్ తండ్రి ఉకోండి గురవయ్య గౌడ్ మృతి బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసన దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం పోలేపల్లి రాంనగర్ గ్రామంలో గురవయ్య గౌడ్ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం గురవయ్య గౌడ్ కుటుంబ సభ్యులకు ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురవయ్య గౌడ్ ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతుని ప్రార్థించారు. గురవయ్య గౌడ్ కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట ముద్దు జోగయ్యగౌడ్, మర్రిగూడ మాజీ సర్పంచ్ నల్ల యాదయ్య గౌడ్, (జర్నలిస్ట్) మొగుతాల శంకర్ గౌడ్, ఉకోండి బ్రదర్స్, నాయకులు ఉన్నారు.

# స్మశాన వాటికలో బర్నింగ్ పాయింట్ ఏర్పాటు



భువనగిరి మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణంలో స్థానిక తాత నగర్ నందు జిట్రిపోతుల ప్రసాద్ జ్ఞాపకార్థంగా దాదాపు 5 లక్షల వ్యయంతో కాష్టం, మండపం ఏర్పాటుకు జిట్రిపోతుల అజయ్ సహాయ సహకారాలతో నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ పనులు త్వరతగాతిగా పనుల నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా ఈ పనులకు సహకరిస్తున్న వార్డు ప్రజలకు నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మాజీ కౌన్సిలర్ సతీష్ లక్ష్మి అజయ్ కుమార్,వనిత జాగృతి సాహిత్య ప్రవళిక వడిచర్ల కృష్ణ యాదవ్,గుర్రాల శ్రీనివాస్, బలరాం,శ్రీను,అంజయ్య, సత్యనారాయణ, నాగులు, తదితరులు పాల్గొన్నారు.

# డా.మహానంద చౌదరి ఔదార్యం అభినందనీయం



మిర్యాలగూడటౌన్,మేజర్‌న్యూస్ః పట్టణానికి చెందిన డాక్టర్ మహానంద చౌదరి ఔదార్యం అభినందనీయమని నల్లగొండ జిల్లా ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్, హ్యూమన్ రైట్స్ డి ఫెండర్ షేక్ హమీద్ పేర్కొన్నారు. ప్రతి ఏడాది ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్లు పంపిణీ చేస్తూ ఆయన ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. ఆదివారం పది ముస్లిం కుటుంబాలకు తన వంతుగా రూ.800 విలువ చేసే రంజాన్ కిట్లను డాక్టర్ మహానంద చౌదరి షేక్ హమీద్ ద్వారా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ముస్లిం మహిళలకు రంజాన్ కిట్లను అందచేశారు. రంజాన్ ఉపవాస దీక్షలను ముస్లిం సోదరీసోదరీమణులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని, ప్రతి ఒక్కరిపై అల్లా అనుగ్రహం ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో శ్రీను,జానీపాషా, వహీద్ పాల్గొన్నారు.

# మంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

మోతె, మేజర్‌న్యూస్ : మోతె మండల పరిధిలో నరసింహపురం గ్రామ సమీపంలో మంత్రి ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది. సుమారు 2000 ఎకరాల పంట పొలాలకు నీరు లేక ఎండిపోయి తీవ్ర నష్టపోతున్నారు. రైతులు అందరూ కలిసి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి సహకారంతో రాష్ట్ర నీటి పారుదల పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించి పాలేరు రిజర్వాయర్ నుండి ఖమ్మం కాలువ గేట్లు ముపించి సాగునీరు త్రాగునీరు కొరకు మోతే మండల పరిధిలో ఉన్న రైతుల కొరకు నీటిని విడుదల చేయడం జరిగింది. మండలో రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ పందిళ్లపల్లి పుల్లారావు, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కో ఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఇదయ్య గౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు తుమ్మేటి అశోక్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య జిల్లా మహిళా అధ్యక్షురాలుగా గరినే ఉమా

కోదాడ, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలిగా పట్టణానికి చెందిన గరినే ఉమామహేశ్వరి ఏకగ్రీవంగా నియమితులైనట్లు పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు పైడిమర్రి నారాయణరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజకీయంగా, ఆర్యవైశ్య సామాజికపరంగా నియోజకవర్గంలో గుర్తింపు ఉన్న వైశ్యరత్న గరినే కోటేశ్వరరావు కోడలైన ఉమామహేశ్వరికి జిల్లా స్థాయి అవకాశం రావడం పట్ల పట్టణానికి చెందిన పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. తనపై నమ్మకం ఉంచి తనకు అప్పగించిన పదవికి పూర్తి న్యాయం చేస్తానని, మహాసభ కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా తెలియజేస్తూ జిల్లాలోని ఆర్యవైశ్య మహిళల ఐక్యతకు కృషి చేస్తానని ఉమామహేశ్వరి తెలిపారు. ఆర్యవైశ్య మహిళలను రాజకీయంగా చైతన్య పరిచేందుకు తన వంతు కృషిచేసి, సంఘ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఆమె ఎన్నికపై జిల్లా పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇమ్మడి రమేష్, ,వంగవీటి శ్రీనివాసరావు, పబ్బిశెట్టి సతీష్, దివ్వెల రామారావు, గుడుగుంట్ల శ్రీనివాసరావు, తవిడిషెట్టి నాగేశ్వరరావు, ఓరుగంటి పాండు యాద సుధాకర్, వైశ్య యువజన సంఘ నాయకులు యిమ్మడి అనంత చక్రవర్తి, డాక్టర్ వంగవీటి భరత్ చంద్ర, ఓరుగంటి నిఖిల్ ,బెలిదే భరత్, వంగవీటి శరత్చంద్ర, అవోప కార్యవర్గం, వాసవి క్లబ్స్ బాధ్యులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# బహిరంగ సభకు తరలివెళ్లిన పద్మశాలీ సంఘం నాయకులు

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః మన వాట, మన హక్కుల కోసం, ఆత్మగౌరవం ,అధికారం కోసం ఆదివారం హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరిగిన ఛలో పద్మశాలీ మహాసభకు తెలంగాణ ప్రాంత పద్మశాలీ సంఘం జిల్లా మహిళా



అధ్యక్షురాలు నక్కా రమాదేవి, పద్మశాలీ సంఘం నాయకులు తరలివెళ్లారు. కార్యక్రమంలో రెబ్బ రమేష్, నక్క రాంబాబు, నక్క శ్రీను, కొంగర శ్రీను, పాపని శ్రీనివాస్, పూర్ణచందర్‌రావు, యరమాద శేఖర్,చిట్టపోలు ఉపేందర్,విప్ప నాగరాజు, విప్ప సత్యనారాయణ,రవి పాల్గొన్నారు.

# కృష్ణా జలాలతో కరువు నెలను సస్యశ్యామలం చేయడమే తన లక్ష్యం

## – ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

## – కృష్ణా జలాలకు ప్రజలతో కలిసి జలహారతి ఇచ్చిన ఎంఎల్ఏ



మునుగోడు, మేజర్‌న్యూస్ : కృష్ణా జలాలతో కరువు నెలను సస్యశ్యామలం చేయడమే తన లక్ష్యం అని ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు నుండి మునుగోడు మండలంలోని చెరువులను నింపడానికి తన సొంత డబ్బులతో కిలోమీటర్ మేర కాలువలు తవ్వించగా వస్తున్న కృష్ణా జలాలకు ఆదివారం ప్రజలతో కలిసి జలహారతి ఇచ్చినారు. మండలంలోని రత్తిపల్లి, బీరెల్లిగూడెం, పులిపల్పుల గ్రామాలకు సాగునీరు అందించే పులిపలుపుల చెరువులోకి కృష్ణా జలాలు చేరడంతో కృష్ణా జలాలకు ప్రజలతో కలిసి పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణా జలాలతో చెరువులను నింపి కరువు నేల అయిన ఈ ప్రాంత ప్రజలకు సాగునీరు అందిస్తానన్నారు.అనంతరం బైక్ పై డొంకదారిలో కృష్ణా జలాలు పారుతున్న ప్రాంతం తోపాటు చెరువులోకి ఎలా చేరుతున్నాయని పరిశీలించారు. చెరువు కట్ట వద్ద నుండే ఇరిగేషన్ అధికారులకు ఫోన్ చేసి వీలైనంత తొందరగా చెరువులు నింపేలా నీటిని పెంచాలని కోరారు.ఇప్పటికే భూగర్భ జలాలు కనిష్ట స్థాయికి పడిపోతున్న తరుణంలో గ్రామాలలో సాగునీటికి తాగునీటికి ఇబ్బంది కలగకుండా కృష్ణా జలాలతో చెరువులు నింపుతున్నమని తెలిపారు.కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ప్రత్యేక చొరవతో తమ గ్రామాలలోని చెరువులకు కృష్ణానది జలాలు రావడంతో ఆయా గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.ఎంఎల్ఏ వెంట ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి,చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, రత్తిపల్లి గ్రామం మాజీ సర్పంచ్ లు మాధగోని రాజేష్ గౌడ్ ,గ్రామ శాఖ అద్యక్షులు గోపగోని పాపయ్య, కుంభం చెన్నారెడ్డి, మేడి యాదగిరి,పుట్ట శ్రీనివాస్ రెడ్డి, బొలుగురి నరసింహ,మాజీ ప్రజా ప్రతినిధులు తది తరులు పాల్గొన్నారు.

# దళిత చైతన్య సంఘం ఆధ్వర్యంలో అంధుల కళాశాలలో అన్నదానం





సీతాఫలమండి, మేజర్ న్యూస్: అనాథలకు, పేద, మధ్య తరగతి వర్గాలకు దళిత చైతన్య సంఘం అండగా ఉంటుందని ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ముప్పిడి నవీన్ కుమార్ మాదిగ అన్నారు. సేవా కార్యక్రమాలలో భాగంగా బన్సిలాల్ పేట్‌లోని దేవనార్ అంధుల కళాశాలలో అన్నదానం చేశారు. 200 మంది అంధులకు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ముప్పిడి నవీన్‌కుమార్ మాదిగ మాట్లాడుతూ అంధులకు ఒక పూట అన్నంపెట్టడం చాలా ఆనందంగా ఉందని, తమ సంఘం అనగారిన వర్గాలకు, పేద మధ్యతరగతి ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, అలాగే పేద ప్రజలు సమస్యలను తెలుసుకుని వారిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అభిషేక్, సతీష్ రాజ్, సాయి, వెంకట్, మనోజ్, విశాల్, సాయి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గన్ ఫౌండ్రీ లో మహిళా దినోత్సవ వేడుకలు




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్ భీష్వ ఆధ్వర్యంలో గన్ ఫౌండ్రీ డివిజన్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గన్ ఫౌండ్రీ బస్తీలో గల లైబ్రరీ ఆవరణలో జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా అపోలో హాస్పిటల్, డాక్టర్ సౌమ్య( సర్జికల్ ,అంకాలజిస్ట్) నారాయణ సేవా సమితి నేషనల్ వైస్ ప్రెసిడెంట్ అలక చౌదరి, బిజెపి సీనియర్ లీడర్ అరుణ జ్యోతి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... సృష్టికి మూలం స్త్రీ అని, స్త్రీ శక్తికి సమానమైనది ఈ లోకంలో లేదని కొని ఆడారు. స్త్రీలపై జరుగుతున్న అఘాయిత్యాలను, నేరాలను ఈ సందర్భంగా ఖండించారు. ప్రభుత్వాలు చట్టాలను కఠినంగా అమలు చేసి మహిళా లోకానికి అండగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా ఇటీవల గౌలిగూడ ఫుల్ బాగ్ బస్తీల్లో నిర్వహించిన స్కిల్ ఇండియా డెవలప్మెంట్ , ఉచిత బ్యూటిషన్ ట్రైనింగ్ కోర్స్ లో పాల్గొన్న వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కావ్య, నిత్య, స్వప్న, గీత,రాజలక్ష్మి, రేఖ, పూజ, మౌనిక, లలిత, శోభ,లక్ష్మి , జ్యోతి, ట్రెజ, కేశవి, శిరీష, శ్రీలత, మాయ డివిజన్ కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన కాస్మోస్ క్లినిక్స్ హాస్పిటల్ ను కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, డాక్టర్ లయన్ శ్రీ ఘట్టమనేని బాబు రావు తో కలిసి ముఖ్యఅతిథిగా పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ సుబ్బారావు, నాయకులు నాయి నేనీ చంద్రకాంత్ రావు, శర్మ , వెంకటేశ్వరరావు, రాంచందర్, మల్లయ్య పాల్గొన్నారు.



